https://teluguislam.net



# పండుగ నమాజు

**160వ అంశం :** ఫిత్ర్ (రంజాన్) పండుగ నమాజుకు వెళ్ళేముందు తీపివస్తువు తిని వెళ్ళటం సున్నత్ (దైవప్రవక్త సంప్రదాయం).

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَايَغْدُوْ يَوْمَ الْفِطْرِ حَتَّى يَأْكُلَ تَمَرَاتٍ وَيَأْكُلُهُنَّ وِتْرًا. رواه البخاري[1]

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఫిత్ర్ పండుగనాడు ఖర్జూరపండ్లు తిననంతవరకు ఈద్గాహ్‌వైపు వెళ్ళేవారు కాదు. ఆయన బేసిసంఖ్యలో ఖర్జూరపండ్లు తినేవారు. (బుఖారీ)[1]

**161వ అంశం:** పండుగ నమాజుకు కాలినడకన వెళ్ళటం, తిరిగిరావటం సంప్రదాయం

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَخْرُجُ إِلَى الْعِيْدِ مَاشِيًا وَيَرْجِعُ مَاشِيًا رواه ابن ماجه[2] (حسن)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కాలినడకనే ఈద్గాహ్‌కు వెళ్ళేవారు. మళ్లీ అక్కణ్ణుంచి కాలినడకనే తిరిగొచ్చేవారు. (ఇబ్నెమాజా-హసన్)[2]

**162వ అంశం:** ఈద్గాహ్‌కు వెళ్ళినప్పుడు, తిరిగొచ్చినప్పుడు దారులు మార్చి నడవటం సంప్రదాయం.

وَعَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا كَانَ يَوْمُ عِيْدٍ خَالَفَ الطَّرِيْقَ رواه البخاري[1]

హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) పండుగరోజు ఈద్గాహ్‌కు వెళ్ళిరావటంలో దారులు మార్చి నడిచేవారు. (బుఖారీ)[3]

**163వ అంశం:** పండుగ నమాజు నగరం వెలుపల విశాలమైదానంలో చేయటం సంప్రదాయం.

**164వ అంశం:** పండుగరోజు స్త్రీలు కూడా ఈద్గాహ్‌కు వెళ్ళాలి.

---

1) ఈదైన్ ప్రకరణం
2) అల్‌బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1071వ హదీసు
3) ఈదైన్ ప్రకరణం

https://teluguislam.net



وَعَنْ أُمِّ عَطِيَّةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ: أَمَرَنَا رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ نُخْرِجَ الْحُيَّضَ يَوْمَ الْعِيدَيْنِ وَذَوَاتِ الْخُدُورِ فَيَشْهَدْنَ جَمَاعَةَ الْمُسْلِمِينَ وَدَعْوَتَهُمْ وَتَعْتَزِلُ الْحُيَّضُ عَنْ مُصَلَّاهُنَّ. متفق عليه[2]

హజ్రత్ ఉమ్మె అతియ్యా (రజి) కథనం: (బక్రీద్, రంజాన్) రెండు పండుగల్లోనూ బహిష్టు స్త్రీలను, పరదా పాటించే మహిళల్ని ఈద్గాహ్‌కు తీసుకెళ్ళాలనీ, అక్కడ ఆ స్త్రీలు ముస్లింల సాముహిక నమాజులో మరియు దుఆలో పాల్గొనాలనీ దైవప్రవక్త (సల్లం) మాకు ఆజ్ఞాపించారు. అయితే బహిష్టు స్త్రీలు మాత్రం నమాజు చేయకుండా ఉండాలని ఆదేశించారు. (బుఖారీ-ముస్లిం)[1]

**165వ అంశం:** పండుగ నమాజుకు అజాన్, ఇఖామత్‌లు ఉండవు.

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: صَلَّيْتُ مَعَ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ الْعِيدَيْنِ غَيْرَ مَرَّةٍ وَلَا مَرَّتَيْنِ بِغَيْرِ أَذَانٍ وَلَا إِقَامَةٍ. رواه مسلم[3]

హజ్రత్ జాబిర్ బిన్ సమురా (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) వెంట ఒకటి రెండుసార్లు కాదు, ఎన్నో సార్లు అజాన్, ఇఖామత్‌లు లేకుండా పండుగ నమాజ్ చేశాను. (ముస్లిం)[2]

**166వ అంశం:** రెండు పండుగల సందర్భాల్లోనూ ముందు నమాజ్ చేసి ఆ తర్వాత ఖుత్బా (ఉపన్యాసం) ఇవ్వటం సంప్రదాయం.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ: كَانَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَأَبُوبَكْرٍ وَعُمَرُ رَضِيَ اللّٰهُ عَنْهُمَا يُصَلُّونَ الْعِيدَيْنِ قَبْلَ الْخُطْبَةِ. متفق عليه[1]

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) (ఆయన తర్వాతి కాలంలో) హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్ (రజి)లు ఖుత్బాకు ముందే నమాజ్ చేసేవారు. (బుఖారీ-ముస్లిం)[3]

**167వ అంశం:** పండుగ నమాజులో అదనంగా పన్నెండు తక్బీర్లు చెప్పటం మసూన్. మొదటి రకాతులో ఖిరాత్‌కు ముందు ఏడుసార్లు మరియు రెండో రకాతులో ఖిరాత్‌కు ముందు ఐదు తక్బీర్లు చెప్పాలి.

عَنْ نَافِعٍ مَوْلَى عَبْدِ اللّٰهِ بْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّهُ قَالَ: شَهِدْتُ الْأَضْحَى وَالْفِطْرَ مَعَ أَبِي هُرَيْرَةَ فَكَبَّرَ فِي الرَّكْعَةِ الْأُولَى سَبْعَ تَكْبِيرَاتٍ قَبْلَ الْقِرَاءَةِ وَفِي الْآخِرَةِ خَمْسَ تَكْبِيرَاتٍ قَبْلَ الْقِرَاءَةِ. رواه مالك[2]

1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 511వ హదీసు
2) అల్బానీ గారి సహీహ్ ముస్లిం-సంక్షిప్తం-427వ హదీసు 3) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 509వ హదీసు

https://teluguislam.net



ఇబ్నె ఉమర్ (రజి) గారి చేత స్వేచ్ఛనొసగబడిన బానిస హజ్రత్ నాఫె (రజి) కథనం: నేను అబూ హురైరా (రజి) వెంట ఈదుల్ అజ్హా, ఈదుల్ ఫిత్ర్ (రంజాన్, బక్రీద్ రెండు పండుగల) నమాజులూ చేశాను. ఆయన మొదటి రకాతులో ఖిరాత్‌కు ముందు ఏడు తక్బీర్లు, రెండో రకాత్‌లో ఖిరాత్‌కు ముందు ఐదు తక్బీర్లు చెప్పారు. *(మాలిక్)*[1]

**168వ అంశం:** పండుగ నమాజుల్లో అదనపు తక్బీర్లు చెప్పినప్పుడు చేతులెత్తాలి.

عَنْ وَائِلِ بْنِ حُجْرٍ رَضِىَ اللّٰهُ عَنْهُ أَنَّهُ كَانَ يَرْفَعُ يَدَيْهِ مَعَ التَّكْبِيْرِ. رواه احمد[2] (حسن)

హజ్రత్ వాయిల్ బిన్ హుజ్ర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తక్బీర్ చెప్పిన ప్రతిసారీ చేతులు పైకెత్తేవారు (అంటే రఫేయదైన్ చేసేవారు). *(అహ్మద్-హసన్)*[2]

**169వ అంశం:** ఖతీబ్ ఖుత్బా ఇచ్చేటప్పుడు మధ్యలో కాసేపు కూర్చోవటం సంప్రదాయం.

عَنْ عُبَيْدِ اللّٰهِ بْنِ عَبْدِ اللّٰهِ بْنِ عُتْبَةَ قَالَ: السُّنَّةُ أَنْ يَخْطُبَ الْإِمَامُ فِى الْعِيْدَيْنِ خُطْبَتَيْنِ يَفْصِلُ بَيْنَهُمَا بِجُلُوْسٍ. رواه الشافعى[1]

హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉత్బా (రజి)కథనం: రెండు పండుగల సందర్భాల్లోనూ ఇమామ్ రెండు ఖుత్బాలు పఠించటం మధ్యలో కాసేపు కూర్చొని రెండింటినీ వేరు పరచటం (దైవప్రవక్త) విధానం. *(షాఫయీ)*[3]

గమనిక : ఈ హదీసు నిరాధారమైనది. పండుగ పూట ఒకే ఖుత్బా యివ్వటం ప్రవక్తగారి సాంప్రదాయం.

**170వ అంశం :** పండుగ నమాజుకు ముందుగాని తర్వాతగాని ఎలాంటి (నఫిల్ లేక సున్నత్) నమాజూ లేదు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِىَ اللّٰهُ عَنْهُمَا قَالَ: خَرَجَ النَّبِىُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ أَضْحَى أَوْفِطْرٍ فَصَلَّى رَكْعَتَيْنِ لَمْ يُصَلِّ قَبْلَهُمَا وَلَا بَعْدَهُمَا. رواه مسلم[2]

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) అజ్హా (బక్రీద్) పండుగ నాడో లేక ఫిత్ర్ (రంజాన్) పండుగ నాడో (ఇంటినుండి) బయలు దేరారు. ఆ రోజు ఆయన రెండు రకాతుల పండుగ నమాజ్ చేశారు. దానికి ముందుగాని తర్వాతగాని ఎలాంటి నమాజూ చేయలేదు. *(ముస్లిం)*[4]

**171వ అంశం:** పండుగ నమాజుల్ని ఆలస్యంగా చేయుటం అవాంఛనీయం.

**172వ అంశం :** ఫిత్ర్ పండుగ నమాజు ఇష్రాఖ్ నమాజు వేళలో చేయాలి.

---

*1) నమాజు ప్రకరణం 2) అల్‌బానీ గారి ఇర్వావుల్ గలీల్ మూడో సంపుటి 641వ హదీసు*
*3) నమాజ్ ప్రకరణం - 463వ హదీసు 4) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం*

https://teluguislam.net



**عَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍ صَاحِبِ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ خَرَجَ مَعَ النَّاسِ يَوْمَ عِيْدِ فِطْرٍ أَوْ أَضْحَى فَأَنْكَرَ إِبْطَاءَ الْإِمَامِ وَقَالَ: إِنَّا كُنَّا قَدْ فَرَغْنَا سَاعَتَنَا هٰذَا وَذٰلِكَ حِيْنَ التَّسْبِيْحِ.** رواه ابوداؤد وابن ماجه[1] (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (రజి) కథనం ప్రకారం తానొకసారి ఫిత్ర్‌పండుగరోజో లేక అజ్‌హా పండుగ రోజో ప్రజలవెంట ఈద్గాహ్‌కు బయలు దేరారు. అప్పుడు తాను ఇమామ్ ఆలస్యాన్ని నిరసిస్తూ, "(దైవప్రవక్త కాలంలో) మేమయితే ఇప్పటికి నమాజు ముగించుకొని ఉండేవాళ్ళం" అని అన్నారు. అప్పుడది ఇష్రాఖ్ వేళ. (అబూదావూద్, ఇబ్నెమాజా-సహీహ్)[1]

**173వ అంశం:** ఖుర్బానీ పండుగ నమాజు త్వరగా, ఫిత్ర్ పండుగ నమాజు కాస్తంత ఆలస్యంగా చేయాలి.

**عَنْ أَبِى الْحُوَيْرِثِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَتَبَ إِلَى عَمْرِو بْنِ حَزْمٍ وَهُوَ بِنَجْرَانَ: (عَجِّلِ الْأَضْحَى وَأَخِّرِ الْفِطْرَ وَذَكِّرِ النَّاسَ)** رواه الشافعى[2]

హజ్రత్ అబుల్ హువైరిస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నజ్రాన్ ప్రాంతానికి గవర్నరు అయిన అమ్ర్ బిన్ హజమ్ (రజి)కు ఓ లేఖలో ఈ విధంగా హితోపదేశం చేశారు: "ఖుర్బానీ పండుగ నమాజు త్వరగానూ ఫిత్ర్ పండుగ నమాజు ఆలస్యంగానూ చేయండి. ఖుత్బా (ఉపన్యాసం)లో ప్రజలకు మంచిని గురించి బోధించండి". (షాఫయీ)[2]

**174వ అంశం:** ఈద్గాహ్‌కు వెళ్ళేటప్పుడు, తిరిగొచ్చేటప్పుడు అత్యధికంగా తక్బీర్లు పఠించటం సున్నత్

**عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ كَانَ يَغْدُوْ إِلَى الْمُصَلَّى يَوْمَ الْفِطْرِ إِذَا طَلَعَتِ الشَّمْسُ فَيُكَبِّرُ حَتَّى يَأْتِيَ الْمُصَلَّى ثُمَّ يُكَبِّرُ بِالْمُصَلَّى حَتَّى إِذَا جَلَسَ الْإِمَامُ تَرَكَ التَّكْبِيْرَ.** رواه الشافعى[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) పండుగరోజు ఉదయాన్నే సూర్యోదయం అయిన వెంటనే తక్బీర్లు పఠిస్తూ ఈద్గాహ్‌కు వెళ్ళేవారు. ఈద్గాహ్‌లో కూడా తక్బీర్లు పఠిస్తూ ఉండేవారు. ఆఖరికి ఇమామ్ (ఖుత్బా ఇవ్వటం కోసం వేదికమీద) కూర్చోగానే తక్బీర్లు పఠించటం ఆపేసేవారు. (షాఫయీ)[3]

**175వ అంశం:** మస్నూన్ తక్బీర్ వచనాలు ఇవి

**عَنِ ابْنِ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ كَانَ يُكَبِّرُ أَيَّامَ التَّشْرِيْقِ: اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ لَا إِلٰهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ وَلِلّٰهِ الْحَمْدُ.** رواه ابن ابى شيبه[3] (صحيح)

---

*1) అల్బానీ గారి సహీహ్ సునన్ ఇబ్నెమాజా మొదటి సంపుటి 1005వ హదీసు*

*2) నమాజ్ ప్రకరణం - 442వ హదీసు 3) నమాజ్ ప్రకరణం - 445వ హదీసు*

https://teluguislam.net



హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) తష్రీఖ్ దినాల్లో (అంటే జుల్ హిజ్జామాసపు (11,12,13 తేదీల్లో) ఈ తక్బీర్ వచనాలు పఠిస్తూ ఉండేవారు.

"అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్ద్" (ఇబ్నె అబీషైబా-సహీహ్)[1]

**176వ అంశం:** ఫిత్ర్ పండుగ నమాజుకు వెళ్ళేముందు, ఖుర్బానీ పండుగ నమాజ్ తర్వాత ఏమైనా తినటం సంప్రదాయం.

عَنْ عَبْدِاللهِ بْنِ بُرَيْدَةَ عَنْ أَبِيهِ قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَا يَخْرُجُ يَوْمَ الْفِطْرِ حَتَّى يَطْعَمَ وَلَا يَطْعَمُ يَوْمَ الْأَضْحَى حَتَّى يُصَلِّيَ. رواه الترمذي[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బురైదా తన తండ్రి నుండి చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఫిత్ర్ పండుగ నమాజ్‌కు వెళ్ళేముందు తప్పకుండా ఏదయినా వస్తువు తిని వెళ్ళేవారు. అలాగే ఖుర్బానీ పండుగ నమాజు చేసేవరకూ ఆయన ఏమీ తినేవారు కాదు. (తిర్మిజీ)[2]

**177వ అంశం :** ఒకవేళ శుక్రవారం రోజు పండుగ వస్తే రెండింటినీ నెరవేర్చటం ఉత్తమం. ఒకవేళ పండుగ నమాజ్ తర్వాత జుమాకు బదులు జుహర్ నమాజ్ చేసుకున్నా ఫర్వాలేదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ: عِيْدَانِ اجْتَمَعَ فِي يَوْمِكُمْ هٰذَا فَمَنْ شَآءَ أَجْزَءَهُ عَنِ الْجُمُعَةِ وَإِنَّا مُجَمِّعُوْنَ إِنْ شَآءَ اللهُ تَعَالَى. رواه ابوداود وابن ماجة[3] (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఈ రోజు రెండు పండుగలూ (ఒకటి పండుగ, రెండోది శుక్రవారం) కలిసొచ్చాయి. కనుక ఎవరయినా జుమా నమాజ్ చేయకుండా కేవలం పండుగ నమాజ్ చేసుకున్నా సరిపోతుంది. మేము మాత్రం (పండుగ నమాజ్, జుమా నమాజ్) రెండూ చేస్తాం. (అబూదావూద్, ఇబ్నెమాజా-సహీహ్)[3]

**178వ అంశం:** ఆకాశం మేఘావృతమై ఉండటం వల్ల చంద్రుడు కనిపించకుండా ఉండి మరునాడు ఉపవాసం మొదలు పెట్టిన తర్వాత చంద్రుడు కని పించాడని తెలిస్తే అప్పటికప్పుడు ఉపవాసం విరమించేయాలి.

---

*1) అల్‌బానీ గారి ఇర్వాఉల్ గలీల్ 3/125*

*2) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 447వ హదీసు*

*3) అల్‌బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపు- 1083వ హదీసు*

https://teluguislam.net



**179వ అంశం:** సూర్యుడు నెత్తినుండి వాలకముందే చంద్రుడు కనిపించాడని తెలిస్తే అదే రోజు పండుగ చేసుకోవాలి. ఒకవేళ సూర్యుడు వాలిన తర్వాత తెలిస్తే మాత్రం పండుగ మరునాడు చేసుకోవాలి.

عَنْ أَبِى عُمَيْرِ بْنِ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُمَا عَنْ عُمُومَةٍ لَهُ مِنْ أَصْحَابِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّ رَكْبًا جَاءُوا إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَشْهَدُونَ أَنَّهُمْ رَأَوُا الْهِلَالَ بِالْأَمْسِ فَأَمَرَهُمْ: أَنْ يُفْطِرُوا، وَإِذَا أَصْبَحُوا أَنْ يَغْدُوا إِلَى مُصَلَّاهُمْ.

رواه ابوداود (صحیح)[1]

హజ్రత్ అబూ ఉమైర్ బిన్ అనస్ (రజి) దైవప్రవక్త అనుచరులయిన తన బాబాయిల నుండి చేసిన కథనం ప్రకారం కొంతమంది రౌతులు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి తాము గతదినం (షవ్వాల్ మాసపు) చంద్రుణ్ణి చూశామని సాక్ష్యం చెప్పారు. వారు చెప్పింది వినగానే దైవప్రవక్త (సల్లం) తన అనుచరుల్ని ఆ రోజు ఉపవాసం విరమించేయుమని ఆదేశించారు. ఆ తర్వాత "రేపుదయం (పండుగ నమాజ్ కోసం) అందరూ ఈద్గాహ్‌కు రావాలి" అని ప్రకటించారు. (అబూదావూద్-సహీహ్)★

**180వ అంశం :** పండుగ నమాజు అందనివారు లేక వ్యాధి మొదలగు కారణాల వల్ల ఈద్గాహ్‌కు వెళ్ళలేకపోయినవారు ఒంటరిగానే రెండు రకాతుల నమాజ్ చేసుకోవాలి.

**181వ అంశం :** పల్లెల్లో కూడా పండుగ నమాజ్ చేయాలి.

أَمَرَ أَنَسُ بْنُ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ مَوْلَاهُمُ ابْنَ أَبِي غَنِيَّةَ بِالزَّاوِيَةِ فَجَمَعَ أَهْلَهُ وَبَنِيهِ وَصَلَّى كَصَلَاةِ أَهْلِ الْمِصْرِ وَتَكْبِيرِهِمْ، وَقَالَ عِكْرِمَةُ أَهْلُ السَّوَادِ يَجْتَمِعُونَ فِي الْعِيدِ يُصَلُّونَ رَكْعَتَيْنِ كَمَا يَصْنَعُ الْإِمَامُ وَقَالَ عَطَاءٌ: إِذَا فَاتَهُ الْعِيدُ صَلَّى رَكْعَتَيْنِ. رواه البخاری[2]

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) తన బానిస అయినా ఇబ్నె అబూ గనియ్యాను మారుమూల గ్రామంలో నమాజ్ చేయించమని ఆదేశించారు. అప్పుడాయన అనస్ ఇంటివారిని ఆయన కుమారులనందర్నీ కూడగట్టారు. ఆ తర్వాత వారందరూ పట్టణ వాసులు తక్బీర్లు చెప్పి నమాజ్ చేసినట్టుగా నమాజ్ చేశారు.

హజ్రత్ ఇక్రిమా (రజి) ఇలా అంటున్నారు: పండుగ రోజు పల్లెవాసులందరూ ఒకచోట చేరి ఇమామ్ చేసినట్టుగా రెండు రకాతుల నమాజ్ చేయాలి.

---

★ *అల్‌బానీ గారి సహీహ్ సునన్ అబూదావూద్ మొదటి సంపుటి 1026వ హదీసు*

https://teluguislam.net



అతా (రహ్మ్లై) ఇలా అన్నారు: పండుగ నమాజ్ (సామూహికంగా) చేయలేకపోయినవారు (ఒంటరిగా) రెండు రకాతులు చేసుకోవాలి. (బుఖారీ)[1]

**182వ అంశం:** అజ్హా పండుగనాడు నమాజ్ చేసి ఖుత్బా విన్న తర్వాత ఆర్థిక స్తోమత కలిగినవారు ఖుర్బానీ ఇవ్వటం సున్నతె ముఅక్కదా.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (مَنْ وَجَدَ سَعَةً لِأَنْ يُضَحِّيَ فَلَمْ يُضَحِّ فَلَا يَحْضُرْ مُصَلَّانَا) رواه الحاكم[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) 'ఖుర్బానీ ఇచ్చే స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వనివాడు మా మస్జిద్‌కు రారాదు' అని అన్నారు. (హాకిమ్)[2]

**183వ అంశం :** ఖుర్బానీ నియమాలు

عَنْ أَنَسٍ قَالَ: ضَحَّى رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِكَبْشَيْنِ أَمْلَحَيْنِ أَقْرَنَيْنِ ذَبَحَهُمَا بِيَدِهِ وَسَمَّى وَكَبَّرَ. قَالَ: رَأَيْتُهُ وَاضِعًا قَدَمَهُ عَلَى صِفَاحِهِمَا وَيَقُوْلُ: بِسْمِ اللهِ وَاللهُ أَكْبَرُ. متفق عليه[3]

హజ్రత్ అనస్ (రజి) కథనం: (ఖుర్బానీ పండుగ రోజున) దైవప్రవక్త (సల్లం) తెలుపు నలుపు రంగులు కలిగి కొమ్ములు తిరిగివున్న రెండు గొర్రెలను తమ స్వహస్తాలతో జిబహ్ చేశారు. ఆయన వాటిని జిబహ్ చేసేటప్పుడు వాటి మెడలమీద కాలుపెట్టి "బిస్మిల్లాహి అల్లాహుఅక్బర్" అని పఠించి జిబహ్ చేయటం నేను చూశాను. ( బుఖారీ-ముస్లిం)[3]

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: أَمَرَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِحَدِّ الشِّفَارِ وَأَنْ تُوَارَى عَنِ الْبَهَائِمِ وَقَالَ: (إِذَا ذَبَحَ أَحَدُكُمْ فَلْيُجْهِزْ) رواه ابن ماجه[4] (حسن)

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (మీరు ఖుర్బానీ ఇవ్వదలచుకుంటే ముందుగానే)కత్తుల్ని బాగా పదునుపెట్టి ఉంచుకోండి. అవి బలిపశువులకు కనిపించకుండా జాగ్రత్తపడండి. జిబహ్ చేసేటప్పుడు తొందరగా జిబహ్ చేయండి. (ఇబ్నె మాజా-హసన్)[4]

**184వ అంశం:** ఒక యేడాది వయసున్న పొట్టేలును ఖుర్బానీ ఇవ్వవచ్చు.

عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: ضَحَّيْنَا مَعَ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِالْجَذَعِ مِنَ الضَّأْنِ. رواه النسائي[1] (صحيح)

1) ఈదైన్ ప్రకరణం 2) అల్‌బానీగారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ మొదటి సంపుటి 1079వ హదీసు
3) అల్‌బానీగారి మిష్కాతుల్ మసాబీహ్ మొదటి సంపుటి 1453వ హదీసు
4) అల్‌బానీ గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ మొదటి సంపుటి 1083వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ ఉఖబా బిన్ ఆమిర్ (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం)తో పాటు ఒక యేడాది వయసున్న గున్న పొట్టేలును ఖుర్బానీ ఇచ్చాము. (నసాయి-సహీహ్)[1]

**185వ అంశం:** ఏడుగురు కలిసి ఒక ఆవునిగాని లేదా ఒంటెనుగాని ఖుర్బానీ ఇవ్వవచ్చు.

عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَمَرَنَا رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ نَشْتَرِكَ فِي الْإِبِلِ وَالْبَقَرِ كُلُّ سَبْعَةٍ مِنَّا فِي بَدَنَةٍ. متفق عليه[2]

హజ్రత్ జాబిర్ (రజి) కథనం: ఒక ఒంటె లేక ఒక ఆవు ఖుర్బానీలో ఏడుగురు భాగం పంచుకోవచ్చని దైవప్రవక్త (సల్లం) మాకు చెప్పారు. (బుఖారీ-ముస్లిం)[2]

**186వ అంశం:** ఇంటి పెద్ద తరపున ఇవ్వబడిన ఖుర్బానీ ఆ ఇంటివారందరి తరపున ఇవ్వబడినట్లుగా పరిగణించబడుతుంది.

عَنْ عَطَاءِ بْنِ يَسَارٍ قَالَ: سَأَلْتُ أَبَا أَيُّوبَ الْأَنْصَارِيَّ كَيْفَ كَانَتِ الضَّحَايَا فِيكُمْ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: كَانَ الرَّجُلُ فِي عَهْدِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُضَحِّي بِالشَّاةِ عَنْهُ وَعَنْ أَهْلِ بَيْتِهِ رواه ابن ماجه والترمذي[3] (صحيح)

హజ్రత్ అతా బిన్ యసార్ (రహ్మలై) కథనం: నేను అబూ అయ్యూబ్ అన్సారీ (రజి)ని "దైవప్రవక్త (సల్లం) కాలంలో మీరు ఖుర్బానీ ఏ విధంగా ఇచ్చేవార"ని అడిగాను. అందు కాయన సమాధానమిస్తూ, "దైవప్రవక్త కాలంలో ప్రతి వ్యక్తి తన తరపున తన ఇంటివారి తరపున ఒకే ఖుర్బానీ ఇచ్చేవాడు" అని చెప్పారు. (ఇబ్నె మాజా, తిర్మిజీ-సహీహ్)[3]

**187వ అంశం:** అజ్‌హా పండుగ నమాజ్ కంటే ముందు ఇవ్వబడే ఖుర్బానీ చెల్లదు.

عَنْ أَنَسٍ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ النَّحْرِ: (مَنْ كَانَ ذَبَحَ قَبْلَ الصَّلَاةِ فَلْيُعِدْ. متفق عليه[4]

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఖుర్బానీ పండుగ రోజు ఇలా అన్నారు: ఎవరయినా నమాజ్ కంటే ముందు ఖుర్బానీ ఇస్తే వారు మళ్లీ ఖుర్బానీ ఇవ్వాలి. (బుఖారీ-ముస్లిం)[4]

---

1) అల్‌బానీ గారి సహీహ్ సుననె నసాయి మూడోసంపుటి 3080వ హదీసు
2) నైలుల్ అవ్‌తార్ హజ్ ప్రకరణం
3) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 5246వ హదీసు
4) అల్లూలు వల్ మర్జాన్ రెండో సంపుటి 1282వ హదీసు

https://teluguislam.net



**188వ అంశం:** ఖుర్బానీ ఇవ్వదలచుకున్నవారు జుల్‌హిజ్జా మాసపు నెలవంక చూసినప్పటి నుంచి ఖుర్బానీ ఇచ్చేవరకు గోళ్లు, వెంట్రుకలు కత్తిరించు కోకుండా ఉండాలి.

عَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ الْعَشْرُ فَأَرَادَ أَحَدُكُمْ أَنْ يُضَحِّيَ فَلَا يَمَسَّ مِنْ شَعْرِهِ وَلَا بَشَرِهِ شَيْئًا.

رواه ابن ماجه (صحيح)

హజ్రత్ ఉమ్మె సలమా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: జుల్‌హిజ్జా మాసపు పదో తేదీన (అంటే పండుగ రోజు) ఖుర్బానీ ఇవ్వదలచుకున్నవారు తమ శరీరంలోని ఏ అవయవం నుండి కూడా వెంట్రుకల్ని, గోళ్లని కత్తిరించుకోరాదు. *(ఇబ్నెమాజా-సహీహ్)*[1]

**189వ అంశం :** ఖుర్బానీ మాంసాన్ని నిల్వ ఉంచుకోవచ్చు.

عَنْ جَابِرٍ قَالَ: كُنَّا لَا نَأْكُلُ مِنْ لُحُوْمِ بُدْنِنَا فَوْقَ ثَلَاثِ مِنًى فَرَخَّصَ لَنَا رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: (كُلُوْا وَتَزَوَّدُوْا) متفق عليه

హజ్రత్ జాబిర్ (రజి) కథనం: మొదట్లో మేము 'మినా'లో ఉండే మూడురోజులు తప్ప ఖుర్బానీ మాంసాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచుకొని తినేవాళ్ళం కాదు. అయితే ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) మాకు అందుకు అనుమతినిస్తూ "తినండి. నిల్వకూడా ఉంచుకోండి" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**190వ అంశం:** ఖుర్బానీ పశువుని ఏదయినా సమాధి లేక దర్గా చుట్టూ ప్రదక్షిణాలు చేయించే ఆచారానికి దైవప్రవక్త విధానంలో ఎలాంటి ఆధారం లభించదు.

**191వ అంశం:** పండుగ నమాజ్ తర్వాత పరస్పరం ఆలింగనం చేసుకునే ఆచారానికి కూడా దైవప్రవక్త విధానంలో ఎలాంటి రుజువు లభించదు.

---

*1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 2548వ హదీసు*

*2) అల్లూలు వల్ మర్జాన్ రెండో సంపుటి 1289వ హదీసు*